01ATP26F_01ATP26F.qxd 26-02-2024 PM 11:05 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 27 ఫిబ్రవరి 2024 పేజీలు : 04

అనంతపురం కాంగ్రెస్ సభకు భారీ జన సమీకరణ

- కాంగ్రెస్ వస్తే ప్రతి పేదవాడికి నెలకు 5వేలు ఇస్తామని నేతల హామీ
- కాంగ్రెస్ అగ్రనేత మల్లిఖార్జున ఖర్గే ప్రకటన
- సభలో వైఎస్ జగన్, చంద్రబాబులపై నిప్పులు చెరిగిన వైఎస్.షర్మిల
- సభకు కాంగ్రెస్‌తోపాటు వామపక్ష నేతలు హాజరు

సభలో మాట్లాడుతున్న మల్లికార్జున ఖర్గే అనువాదం చేస్తున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి

సభలో ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటిస్తున్న కాంగ్రెస్ రాష్ట్ర నేతలు

సభలో అభివాదం చేస్తున్న కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం రాష్ట్ర నేతలు

అనంతపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి పేదవాడి అకౌంట్‌లో నెలకు 5వేలు వేస్తామని ఈ విధంగా సంవత్సరానికి 60వేలువేసి ఆయాపేద కుటుంబాలను ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ తరుపున ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే ప్రకటించారు. ఈ ప్రకటనకు సభలోని జనాల నుంచి మంచి స్పందన లభించింది. వేదికపై నున్న నాయకులు చేతులు ఊపుతూ ప్రజలకు అభివాదం చేయగా ప్రజల నుంచి కూడా మంచి స్పందన లభించింది. అనంతపురంలోని కొత్తూరు జూనియర్ కళాశాల ఆవరణంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన కాంగ్రెస్ బహిరంగ సభకు భారీ ఎత్తున జనం విచ్చేశారు. కాంగ్రెస్‌తోపాటు సిపిఐ, సీపీఎం పార్టీల నుంచి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు. సభలో కాంగ్రెస్ జెండాలతోపాటు సిపిఐ, సిపిఎం జెండాలు కూడా రెపరెపలాడాయి. బహిరంగ సభ జరిగిన ప్రాంగణంలో అనంతపురంలోని వివిధ కూడళ్లలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధినేత వైఎస్.షర్మిల ఫ్లెక్సీలు ఎక్కడ చూసినా కనిపించాయి. ఈ సభ ద్వారా కాంగ్రెస్ క్యాడర్‌లో ఉత్సాహం కనిపించింది. సభలో మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి ప్రత్యేకంగా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ప్రసంగానికి తెలుగులో అనువాదం చేశారు. కాంగ్రెస్ పార్టీ తరుపున అనంతపురం నుంచి ఎన్నికల సంగ్రామం పూరించేందుకు సోమవారం వామపక్ష పార్టీలతో కలిసి కాంగ్రెస్ భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సభకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భారీ జన సమీకరణ చేశారు. ఈ సభలో కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రతిపేదవానికి నెలకురూ.5వేలు అకౌంట్‌లో వేస్తామని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, వామపక్ష అభ్యర్థులను గెలిపించి ప్రధాని మోదీకి బుద్ధి చెప్పాలని ఏఐసిసి అధినేత మల్లిఖార్జున ఖర్గే, పిసిసి అధ్యక్షురాలు షర్మిల ప్రకటించడం విశేషం. సభలో ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.5వేలు ఇస్తామని ప్రకటించడంతో ఇతర కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు కలిసి వైఎస్.షర్మిల కూడా చప్పట్లతో ఆనందాన్ని పంచుకున్నారు. సభలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైఎస్.షర్మిల కాంగ్రెస్ అగ్రనేతలు కెవిపి రామచంద్రరావు, తెలంగాణ కాంగ్రెస్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఏపి కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్‌తోపాటు కాంగ్రెస్ నేతలు ఎన్.రఘువీరారెడ్డి, పల్లం రాజు, జెడి శీలం, కనుమూరి బాపిరాజు, డా.శైలజానాథ్, రుద్రం రాజు, జంగా గౌతమ్ తదితర నేతలు, కార్యకర్తల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ వరాలు ప్రకటించడం విశేషం. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఎం రాష్ట్రకార్యదర్శి శ్రీనివాసరావు, తదితర ముఖ్య నేతలు కూడా ఈ సభకు హాజరయ్యారు. కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు దాదా గాంధీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు శంకర్, పెనుకొండ కాంగ్రెస్‌నేత కెటి.శ్రీధర్, అనంతపురం జిల్లాకు సంబంధించి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు సుధాకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఎం జిల్లాకార్యదర్శి రాంభూపాల్‌పాల్గొన్నారు. అనంతపురం కాంగ్రెస్ సభలో కాంగ్రెస్, వామపక్షాలతో కలిసి ఎన్నికల్లో ముందుకుపోతున్నట్లు కేంద్రంలో అధికారంలోఉన్న బిజెపిపైన, రాష్ట్రంలో అధికారంలోఉన్న వైసీపీపైన ప్రతిపక్షపార్టీలైన చంద్రబాబుపై సభలో కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో ఆరోపణలుచేయడం చర్చనీయాంశంగా మారింది. ఏఐసిసిఅధ్యక్షులు మల్లిఖార్జునఖర్గే తన ప్రసంగంలో.. కేంద్రంలో అధికారంలోఉన్న బిజెపి ప్రభుత్వతీరును ఎండగట్టారు. వైఎస్‌షర్మిల తన ప్రసంగంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న సీఎం జగన్ ప్రభుత్వతీరును గత ఐదేళ్లలో జగన్ అనుసరించిన విధానాలను తప్పు పడుతూనే మరోవైపు ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడుతీరును కూడా బిజెపితో దోస్తి కొనసాగించడంపై నిప్పులు కురిపించారు. ఓ వైపు జగన్‌ను, మరోవైపు చంద్రబాబునాయుడును సభలో వైఎస్.షర్మిల ఏకిపారేశారు. వైఎస్ షర్మిల ప్రసంగాన్ని సభకువచ్చినవారు ఆసక్తిగా ఆలకించారు. షర్మిలప్రసంగం విమర్శనాత్మకంగా టిడిపితీరును, అటు వైసీపీతీరును దుయ్యబడు తూ పలు అంశాలపైమాట్లాడినప్పుడు ప్రజలుఆసక్తిగా విన్నారు.

వై.ఎస్.జగన్, చంద్రబాబులు బిజెపితో దోస్తీకి ఎందుకు వెంపర్లాడుతున్నారు

- వై.ఎస్.జగన్ ప్రభుత్వంలో రైతులు ఆనందంగా ఉన్నారా - ఏపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల

సభలో మాట్లాడుతున్న ఏపి కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల

అనంతపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త బ్యూరో

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గత పదేళ్ళలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ఎంతో అన్యాయం చేసినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు బిజెపితో పొత్తులకు ఎందుకు వెంపర్లాడుతున్నారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి నిలదీశారు. బిజెపితో స్నేహానికి గల కారణాలను జగన్‌రెడ్డి, చంద్రబాబులు ప్రజలకు సమాధానం చెప్పిన తరువాతే ఓట్లు అడగాలని ఆమె డిమాండ్ చేశారు. గత పదేళ్ళలో అటు చంద్రబాబు ప్రభుత్వం ఇటు వై.ఎస్.జగన్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని కేవలం కేం ద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి మోకరిల్లేందుకే సరిపోయిందని ఆమె ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడేందుకు ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పథకాలను జనంలోకి తీసుకెళ్ళాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతపురంలోని కొత్తవూరు బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో సోమవారం సాయంత్రం నిర్వహించిన కాంగ్రెస్ భారీ బహిరంగ సభలో ఏఐసిసి అధినేత మల్లిఖర్జేతో కలసి ఆమె మాగట్లాడారు. సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ రాష్ట్ర నేతలు పాల్గొన్న ఈ బహిరంద సభలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్.షర్మిలా మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గత పదేళ్లు పరిపాలించిన చంద్రబాబునాయుడు, వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిలు రాష్ట్ర హక్కుల కోసం పని చేయలేదని, రాష్ట్రాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తాకట్టు పెట్టారని, గత పదేళ్లలో రాష్ట్రం ఏమైనా అభివృద్ధి చెందిందా మిగతా 3 లో...

సభకు హాజరైన భారీ జన సంద్రోహం

ధర్మవరం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనుల ప్రారంభం

వర్చువల్ విధానంలో మాట్లాడుతున్న ప్రధాని నరేంద్రమోడీతో పాటు రైల్వే శాఖామంత్రి

ధర్మవరం టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

దేశంలో 554 రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేసే క్రమంలో భాగంగా సోమవారం ధర్మవరం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శిలాఫలకం ఆవిష్కృతం అయ్యింది. పెద్దసంఖ్యలో బిజెపి నాయకులతో పాటు స్థానికులు, రైల్వే మిగతా 3 లో...

ప్రతి రోజూ ఉపాధి పనుల నివేదికలు అందించండి

-ఓటరుజాబితా క్లైములు రేపటిలోగా పరిష్కరించాలి -జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఆయా మండలాల్లో జరుగుతున్న ఉపాధి పనుల నివేదికలను ఎంపిడిఓలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రతి రోజూ తనకు నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో మిగతా 3 లో...

రూ.17 కోట్లతో హిందూపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

- శంకుస్థాపన చేసిన నాయకులు

హిందూపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమృత్ భారత్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పేరుతో చేపట్టనున్న పనులను లాంచనంగా స్థానిక రైల్వేస్టేషన్‌లో అధికారులు, నాయకులు సోమవారం ప్రారంభించారు. దాదాపు 17 కోట్లతో అభివృద్ధి పరచనున్నారు. స్టేషన్‌పై ప్రయాణీకుల కోసం లిఫ్ట్, ఇప్పుడున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి మిగతా 3 లో...

బీసీలకు రాజకీయ వేదిక తెలుగుదేశం పార్టీనే

- బీసీల చేతిలో వైసీపీ ఘోరంగా ఓడిపోవడం ఖాయం...
- జయహో బీసీ సభలో మాజీ మంత్రి కాలవ

బీసీ సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ

సభను పట్టణ పరిధిలోని మధ్యాహ్నానేశ్వరస్వామి దేవాలయంలో నిర్వహించారు. అంతకు ముందు పట్టణంలోని ఎన్‌టి రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీగా మధ్యాహ్నానేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీల రాజకీయ వేదికగా ఉన్న తెలుగుదేశం పార్టీ 40ఏళ్లుగా మిగతా 3 లో...

రాయదుర్గం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:

బడుగు, బలహీన వర్గాలైన బీసీలకు రాజకీయ వేదిక తెలుగుదేశం పార్టీనేనని వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా బీసీ చేతిలో వైసీపీ పార్టీ ఘోరంగా ఓటమిపాలవ్వడం ఖాయమని మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు, రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం సాయంకాలం రాయదుర్గం నియోజకవర్గం నుండి జయహో బీసీ

పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న బీసీలు..

దశాబ్దపు కల.. దరిచేరుతున్న వేళ..!

రూ. 9.25 కోట్లతో రాయలచెరువు-డోన్ రహదారి నిర్మాణం విమర్శకుల నోళ్లకు తాళం వేసే చర్యలకు ఎమ్మెల్యే శ్రీకారం

చందనలో డోన్-రాయలచెరువు రహదారి నిర్మాణ పనులను ప్రారంభింపజేస్తున్న ఎమ్మెల్యే

తాడిపత్రి,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:

దశాబ్ధ కాలంగా స్థానికులను వేదిస్తున్న రాయలచెరువు-డోన్ రహదారి నిర్మాణం త్వరలో పూర్తిచేసుకొని ప్రజల దరిచేరనుంది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా పదేళ్లకు పైగా నరకయాతన పడుతున్న స్థానికులకు ఎమ్మెల్యే చొరవతో ఎట్టకేలకు ఉపశమనం లభించనుంది. 2014 నుంచి స్థానిక ప్రజలతో పాటు యువకులు కూడా మండల స్థాయి అధికారుల నుంచి రాష్ట్ర స్థాయి అధికారుల వరకు ఎన్నో సార్లు వినతి పత్రాలు, సంతకాల సేకరణ వంటి కార్యక్రమాలు చేపట్టినా స్పందన కరవైంది. డోన్-రాయలచెరువు మధ్యన కర్నూలు జిల్లా సరిహద్దు వరకు రహదారి నిర్మాణం ఇటీవల పూర్తి చేసుకోవడంతో ప్రత్యర్థి పార్టీకి చెందిన చోటా మిగతా 3 లో...

కళ్యాణదుర్గంను అభివృద్ధి చేస్తా..

- 6నెలల్లో ప్రజల సమస్యలను పరిష్కరిస్తా..
- నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తా
- టిడిపి అధికారంలోకి వస్తే కళ్యాణదుర్గంలో 120 చెరువులకునీరు
- కళ్యాణదుర్గం టిడిపి టికెట్ ఇచ్చినందుకు చంద్రబాబుకు కృతజ్ఞతలు
- కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు

మాట్లాడుతున్న కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాను. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో బైరవాణి తిప్పప్రాజెక్టు ద్వారా 120 చెరువులకు నీరు అందిస్తానని కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే తన ముందున్న లక్ష్యమని,నిరుద్యోగ యువతకు పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తానిన కళ్యాణ దుర్గం టిడిపి అభ్యర్థి ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత అమిలినేని సురేంద్ర బాబు స్పష్టం చేశారు. సోమవారం అనంతపురం నగరంలోని ఎస్ఆర్‌సి సమావేశ భవనంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ.. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని కరువుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యమని తెలిపారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో తాగునీరు, సాగునీరుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బైరవాని తిప్ప ప్రాజెక్టు ద్వారా చెరువులకు నీరు అందిస్తామన్నారు. ఈ నెల 29వ తేది నుంచి నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుంటానన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రవబాబునాయుడు గత ప్రభుత్వంలో అనంతపురం జిల్లా ఎంతో అభివృద్ధి మిగతా 3 లో...

మారని జడ్పి ఉన్నతాధికారుల తీరు

- పదోన్నతుల ఉత్తర్వుల కార్యక్రమానికి గైర్హాజరైన సీఈఓ, జడ్పి సిఈఓలు - ఏఓతోనే కార్యక్రమం కొనసాగించిన జడ్పి చైర్మన్

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

జిల్లా పరిషత్‌లో ఉన్నతాధికారుల వ్యవహారి శైలి మరోసారి వివాద స్పదమైంది. జిల్లా పరిషత్‌లో ఎన్నో ఏళ్లుగా ఆఫీస్ సబార్డినేటర్లుగా పని చేస్తున్న 46 మందికి రికార్డు అసిస్టెంట్లుగా, ల్యాబ్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ నాలుగు గంటలకే తన ఛాంబర్‌కు కార్యక్రమం కోసం చేరుకున్నారు. వివిధ మండలాల నుంచి వచ్చిన జడ్పిటిసిలు, నాయకులతో ఈ సందర్భంగా ఆమె సమావేశమయ్యారు. తమ మండలాల పరిధిలో అభివృద్ధి పనులకు సంబంధించి అందించిన అంచనాలను ఆమోదించడం లేదని జడ్పి చైర్మన్ దృష్టికి వారు తీసుకొచ్చారు. చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించలేని పరిస్థితుల్లో తామెందుకు ప్రజా ప్రతినిధులుగా కొనసాగాల్సి వస్తోందో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, డిప్యూటీ సీఈఓ లలితాభాయిని తన ఛాంబర్‌కి పిలిపించి ప్రజా ప్రతినిధుల సమక్షంలోనే వారి సమస్యల పరిష్కారంలో జరుగుతున్న జాప్యాన్ని నిలదీశారు. దీంతో డిప్యూటీ సీఈఓ లలితా బాయి జడ్పి చైర్మన్ సమక్షంలోనే ప్రతినిధుల సమక్షంలో వాదోప వాదాలు చేయడం పట్ల జడ్పి చైర్మన్ ఆమె పనితీరుపట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. గంటల తరబడి ప్రజా మిగతా 4 లో...

యాడికి మండలంలో డీజిల్ తోడేళ్లు

- చోద్యం చూస్తున్న పోలీసులు

యాడికి మండలంలో యథేచ్ఛగా సాగుతున్న ఇంధన విక్రయాలు

యాడికి(తాడిపత్రి),ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:

యాడికి మండలంలో డీజిల్ దందా పెద్ద ఎత్తున సాగుతోంది. రోడ్ల పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా పెద్ద ఎత్తున విక్రయిస్తున్న ఈ అక్రమ డీజిల్ కోసం పెట్రోల్ బంకులను కాదని వినియోగదారులు వాటి దారిపడుతున్నారంటే అక్రమ డీజిల్ విక్రయాలు ఏ స్థాయిలో జరుగుతున్నాయో ఇట్టే ఊహించుకోవచ్చు. ఐఓసీ, హెచ్‌పీ, భారత్ పెట్రోలియం డీలర్ల వద్ద లీటర్ డీజిల్ రూ.99 లు ఉండగా వీరి వద్ద రూ. 90 లకే దొరుకుతోంది. కర్నాటక నుంచి అక్రమార్గంలో పెద్ద ఎత్తున తీసుకొచ్చి ప్రమాదకరంగా నిల్వ ఉంచుకొని విక్రయించే వారు కొందరైతే..జాతీయ రహదారి గుండా వెళ్లే వాహనాలు, రాయలచెరువులో నిలిపి ఉంచే వాహనాలను లక్ష్యంగా చేసుకొని దొంగలు దొంగలించిన డీజిల్‌ను తక్కువ ధరకు కొనుగోలు చేసి విక్రయించే వారు మరికొందరు ఇక్కడ రాజ్యమేలుతున్నారు. ఇటీవల పోలీసులకు పట్టుబడిన అయిదుగురు అంతర్రాష్ట్ర దొంగల ముఠా 'పార్థీ గ్యాంగ్' సభ్యుల నుంచి డీజిల్ స్వీకరించిన వారిలో యాడికి మండలానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఉన్నట్లు పోలీసుల విచారణలో తేలడం విశేషం. యాడికి మండలంలోని వేములపాడు, బోగాలకట్టల్లో ఇలా అక్రమ డీజిల్ విక్రయాలు సాగిస్తున్న మిగతా 3 లో...

జిల్లా మెడికల్ అసోసియేషన్ కమిటీ ఎంపిక

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

కమిటీ సభ్యులు

సత్యసాయి జిల్లా మెడికల్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక సోమవారం హిందూపురం పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. సత్యసాయి జిల్లా మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా శివకుమార్, కార్యదర్శిగా నాగరాజు, కోశాధికారిగా అనిల్‌లను ఎన్నుకున్నారు. ఎన్నికల అబ్జర్వర్లుగా శ్రీకాకుళం డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ కార్యదర్శి మణిరాజు, చిత్తూరు జిల్లా కెమిస్ట్ డ్రగ్ అసోసియేషన్ అధ్యక్షులు నరేష్‌బాబు, శ్రీకాకుళం డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ కోశాధికారి మురళిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సీమాంధ్ర డ్రగ్ డీలర్ అసోసియేషన్ కార్యదర్శి కరుణకుమార్‌గుప్తా, మాజీ అధ్యక్షులు కృష్ణమూర్తి, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ మేడం వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఫీజులతో సంబంధం లేకుండా హాల్ టికెట్లు ఇవ్వండి

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మాట్లాడుతున్న బాబావలి

పట్టణంలో ఉన్న ప్రైవేటు కార్పోరేట్ కళాశాలల్లో ఇంటర్ విద్యార్థులకు ఫీజులతో సంబంధం లేకుండా అందరికి హాల్ టికెట్లు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ జిలా ్ల ఉపాధ్యక్షులు బాబావలి డిమాండ్ చేశారు. ఈసందర్భంగా బాబావలిమాట్లాడుతూ ఫీజుల పేరుతో విద్యార్థులకు హాల్‌టికెట్లు అందించకుండా విద్యార్థులను వారి తల్లిదండ్రులను వేధించే కళాశాలలముందు ఎస్ఎఫ్ఐ ప్రత్యక్షఆందోళనకు దిగుతుందని అంతేకాకుండా అలాంటి కళాశాలలపై విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చంద్రశేఖర్, తరుణ్, భగత్, మహేష్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలి

- చిలమత్తూరులో పేదల భారీ ర్యాలీ

చిలమత్తూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

నినాదాలు చేస్తున్న దృశ్యం

ఇంటి స్థలాల కోసం సిపిఎం ఆధ్వర్యంలో పేదలు హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు పేదలకు సానుకూలంగా 8 వారాల్లోపు ఇంటి పట్టాలు ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం చిలమత్తూరు మండల కేంద్రంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ భాగ్యలతకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఎం కార్యవర్గివర్గ సభ్యులు ఈఎస్ వెంకటేష్, జంగాలపల్లి పెద్దన్న, వ్యకాసం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో పేదలు దాదాపు 7 నెలలుగా ఆందోళనలు చేస్తున్నప్పటికి పట్టించుకున్న పాపానపోలేదన్నారు. ప్రభుత్వం గుర్తించిన జగనన్న లేఅవుట్ కోడూరు రెవెన్యూ పొలంలో 805-6, 805-7లోనే గుడిసెలు వేసుకుని నివాసం వుంటున్నామన్నారు. గుడిసెలు వేసుకున్న వారందరు ఈ ప్రభుత్వం నాలుగేళ్ల క్రితం అర్హులుగా గుర్తించిన వారన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 90 రోజుల్లో పథకంలో అర్హులుగా వున్న వారన్నారు. కోట్ల విలువైన భూమి కాజేసేందుకు కుట్ర చేయడంతో కోర్టును ఆశ్రయించామన్నారు. హైకోర్టు 8 వారాల్లోపు పేదలందరికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని చెప్పిందన్నారు. 6 వారాలు అయినా ఎలాంటి కదలిక లేకపోవడంతో నిరసన తెలియచేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ కోర్టు ఉత్తర్వులు అమలు చేస్తామని ఈ విషయాన్ని జాయింట్ కలెక్టర్‌కు వివరిస్తామని తెలిపారు. ఈ కార ్య క్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న, సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్, లక్ష్మినారాయణ, రామచంద్రరాయల్, చందు, సదాశివారెడ్డి, రహంతుల్లా, వేణు, నాగరాజు, రజీయాభాను, యస్మిన్, అలివేలమ్మ, మాబున్ని, మహిళలు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

శ్రీసీతారాముల విగ్రహాలకు రూ.1.45 లక్షల విరాళం

లేపాక్షి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

విరాళం అందచేస్తున్న దృశ్యం

మండలంలోని బిసలమానేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున ్న ఆలయంలో ప్రతిష్ఠ కోసం శ్రీసీతారాముల విగ్రహాల ఏర్పాటుకు బిసలమానేపల్లి గ్రామానికి చెందిన అండగి ప్రకాష్ కమిటీ సభ్యులకు 1.45 లక్షల రూపాయల విరాళాన్ని అందచేశారు. దాదాపు 80 సంవత్సరాల క్రితం గ్రామంలో గ్రామస్తుల ఆర్థిక సాయంతో భజన మందిరాన్ని ఏర్పాటు చేశారు. అందులో ప్రతి రోజు శ్రీరామ భజన కార ్యక్రమాన్ని నిర్వహించేవారు. భజన మందిరం శిథిలావస్థకు చేరడంతో దాని స్థానంలో శ్రీసీతారాముల ఆలయాన్ని నిర్మించాలని గ్రామస్తులు ఒక సంఘంగా ఏర్పడి సంకల్పించారు. వెంటనే గ్రామస్తులు ఆర్థిక సహకారంతో భజన మందిరాన్ని తొలగించి శ్రీసీతారాముల ఆలయాన్ని నిర్మించేందుకు పనులు ప్రారంభించారు. ఆలయ నిర్మాణానికి పలువురు దాతలు విరాళాలు అందచేశారు. ఆలయ నిర్మాణం దాదాపు పూర్తి కావస్తోంది. శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి విగ్రహాలకు అవసరమైన మొత్తం నిధులను అంగడి ప్రకాష్ 1.45 లక్షల రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందచేశారు. ప్రస్తుతం ఆయన బెంగుళూరులో స్థిరపడ్డారు. గ్రామంలో ఆలయ నిర్మాణంలో తాను భాగస్వామిని అవుతానని అందులో భాగంగా విగ్రహాల ప్రతిష్ఠకు అవసరమైన నిధులను సమకూర్చినట్లు ప్రకాష్ తెలిపారు. ఈ కార ్య క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

అకస్మాత్తుగా ఎద్దు మృతి...

బొమ్మనహాళ్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:

మృతి చెందిన ఎద్దు...

మండల పరిధిలోని కొళగనహాళ్లి గ్రామంలో వ్యవసాయ పనులు చేస్తుండగా ఒక ఎద్దు మృతి చెందిన సంఘటన సోమవారం వెలుగుచూసింది. బాధిత రైతు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హరిజన రామాంజినేయులు అనే రైతు మూడెకరాల పొలంలో పత్తి పంటను సాగు చేసేందుకు సేద్యం పనులు చేస్తుండగా అకస్మాత్తుగా ఎద్దు కుప్పకూలిపోయి మృతి చెందిందన్నారు. గత ఆరు నెలల కితం రూ.1.60లక్షలు వెచ్చించి కొనుగోలు చెందడంతో రూ.80వేలు నష్టం జరిగిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గుర్తించి బాధితున్ని ఆదుకోవాలని స్థానికులు, గ్రామస్థులు కోరారు.

చంద్రబాబుని కలిశాక భవిష్యత్ కార్యచరణ

- ఉమా మహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ఉమా మహేశ్వరనాయుడు

కార్యక్రమానికి హాజరైన టిడిపి నాయకులు, కార్యకర్తలు

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుని కలిశాక తమ భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తామని కళ్యాణదుర్గం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేత ఉమా మహేశ్వరనాయుడు స్పష్టం చేశారు. అభ్యర్థుల ప్రకటన రెండు రోజుల తర్వాత కళ్యాణదుర్గం ఉమా మహేశ్వరనాయుడు చేరుకున్నాడన్న సంగతి తెలుసుకున్న పార్టీ శ్రేణులు భారీ ఎత్తున సోమవారం అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గంలో ఉమా మహేశ్వరనాయుడు క్యాంపు కార్యాలయానికి తరలివచ్చాయి. ఈ సందర్భంగా అన్ని మండలాలకు చెందిన నాయకులు క ఆర్యకర్తలు తమ ఆవేదనను ఆక్రోశాన్ని వ్యక్తం చేసి ఏం తప్పు చేశామని మనకు టికెట్ చంద్రబాబునాయుడు కేటాయించలేదని ఉమా మహేశ్వరనాయుడును ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పని చేసే కళ్యాణదుర్గానికి ఒక గుర్తింపు తీసుకొచ్చిన మీకే అన్యాయం జరిగిందని ఆక్రోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను సముదాయించిన ఉమా మహేశ్వరనాయుడు ఈ విషయాన్ని పార్టీ అధినేత దృష్టికి తీసుకెళ్లి భవిష్యత్ కార్యచరణ మీ అందరి ఆలోచనలకు అనుగుణంగా ప్రకటిస్తానని వారికి నచ్చ చెప్పారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి వేలాది మంది ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.

అమిలినేని సురేంద్రబాబును కలిసిన జనసేన నాయకులు

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

సురేంద్రబాబును సన్మానిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబును అనంతపురంలో యస్ఆర్ గ్రాండ్ హోటల్‌లో జిల్లా జాయింట్ సెక్రెటరీ జనసేన టిడిపి పాయింట్ ఆఫ్ కాంట్రాక్ట్ పర్సన్ బాల్యం రాజేష్, కళ్యాణదుర్గం నియోజకవర్గం ఐదు మండలాల నాయకులు, వీర మహిళలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఇంటింటికీ వైసీపీ కార్యక్రమం

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ప్రజలతో మాట్లాడుతున్న ఎంపి తలారి రంగయ్య

కళ్యాణదుర్గం మున్సిపాల్ పరిధిలోని 14వ వార్డు వడ్డెర కాలనీ పర్యటనలో భాగంగా స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఇంటి ఇంటికి వెళ్లి వారి సమస్యలను తెలుసకుంటూ జగనన్నకు మద్దతుగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసే గెలిపించాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయ కర్త తలారి రంగయ్య ప్రజలను కోరారు.

ఏ హోదాతో ఆర్పీలతో సమావేశం...

మెట్టుకు ఇదేం పని... కాలవ ప్రశ్న...

రాయదుర్గం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:

ఆర్పీలతో సమావేశం నిర్వహిస్తున్న మెట్టు గోవిందరెడ్డి.

రాయదుర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి సోమవారం అతని ఇంటివద్ద మెప్మా ఆర్పీలతో సమావేశం నిర్వహించాడన్ని టిడిపి నియోజకవర్గం అభ్యర్థి కాలవ శ్రీనివాసులు తప్పుపట్టారు. ఏహోదాతో మెట్టు ఆర్పీలను తన ఇంటికి పిలుపించుకుంటారని ఆయన ఒక ప్రకటనలో ప్రశ్నించారు. రాయదుర్గం పట్టణంలో మెప్మా విభాగంలో సేవలందిస్తున్న ఆర్పీలను బలవంతంగా మెట్టు ఇంటికి పిలిపించుకున్నారని ఆరోపించారు. అతనికి పార్టీ పదవి తప్ప ప్రభుత్వంలో ఎలాంటి అధికారిక హోదా లేదన్నారు. కేవలం అధికార పార్టీలో ఉన్నందువల్లే మెట్టుకు అధికారులు జీ హుజూర్ అంటున్నారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇలాంటి సమావేశాలు నిర్వహించడం అధికార దుర్వినియోగమే అవుతుందన్నారు. దీనిపై తాము ఎన్నికల కమిషనర్ దృష్టికి తీసుకెళతామన్నారు. మెట్టు సమావేశంపై సంబంధిత అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని కాలవ డిమాండ్ చేశారు.

వైసీపీ నుండి టిడిపిలో చేరిక....

రాయదుర్గం రూరల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:

టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి కాలవ

మండలంలోని రాయంపల్లి గ్రామానికి చెందిన 30కుటుంబాలు వైసీపీ వీడి టిడిపిలో చేరారు. సోమవారం ఉదయం గ్రామానికి చెందిన వైసీపీ పార్టీలో చురుకుగా పనిచేస్తూ పార్టీని బలోపేతం చేస్తున్న వైసీపీ కార్యకర్తలు ప్రస్తుతం వైసీపీ పరిస్థితి జగన్‌పాలన పై విసుగు చెంది మండల కన్వీనర్ ఎంఆర్ఎఫ్ హనుమంతు ఆధ్వర్యంలో రాయంపల్లి గ్రామానికి చెందిన నరసింహులు, సురేంద్ర, రుద్రప్ప, శంకర్ వీరితో పాటు 27కుటుంబాలు టిడిపి పార్టీలో చేరారు. వీరిని పార్టీ కండువా వేసి మాజీ మంత్రి, పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం అందరం కలిసికట్టుగా పనిచేసి టిడిపి గెలుపు కోసం కృషిచేయాలని ఆయన సూచించారు.

శివనామస్మరణతో మారుమోగిన దుర్గం రోడ్లు....

రాయదుర్గం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:

శివస్వాముల ఊరేగింపులో పాల్గొన్న పాటిల్ అజయ్‌కుమార్‌రెడ్డి

పట్టణంలో శివ మాలధరించిన శివ స్వాములు ఊరేగింపుతో రాయదుర్గం ప్రధాన రోడ్లన్ని మారుమోగిపోయ్యాయి. సోమవారం పట్టణంలోని శాంతి నగర్‌లో ఉన్న పెద్ద బన్ని మహంకాలి అమ్మవారి ఆలయం నుండి శివ ఉత్సవ మూర్తిని అశ్వరథోత్సవంపై కొలువు తీర్చి నగర సంకీర్తన ఊరేగింపును చేపట్టారు. ఈ ఊరేగింపు శాంతినగర్ నుండి బళ్లారి రోడ్డు మీదుగా వినాయకసర్కిల్, టిచర్స్ కాలనీ, ఓంకారేశ్వర ఆలయం వరకు కొనసాగింది. శివమాల ధరించిన స్వాములు ఈ ఊరేగింపులో నృత్యాలు చేస్తూ భస్మంను ఒంటిపై రాసుకుని శివుడి పాటలకు నృత్యాలు చేస్తూన్న దృశ్యాలు పట్టణ ప్రజలను ఆకట్టుకున్నాయి. అనంతరం ఈ ఊరేగింపులో పాటిల్ అజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పాటిల్ అజయ్‌కుమార్‌రెడ్డికి శివమాల ధరించిన స్వాములు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

అలిమినేనిని కలిసిన మండల తెదేపా నాయకులు

బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త,

అలిమినేనిని కలిసిన మండల నాయకులు

అలిమినేని సురేంద్ర బాబును సోమవారం అనంతపురంలో తన స్వగృహంలో తెలుగుదేశం మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి మద్దతుతెలిపారు. తెదేపా అధ్యక్షుడు కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ టికేట్ అలిమినేని సురేంద్రబాబుకు ప్రకటించడంతో అధినేత నిర్ణయాన్ని స్వాగతిస్తూ మేముసైతం మీవెంటేఅంటూ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వినర్ రాయల్ మంజునాథ,నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సందీప్,మాజి సర్పంచ్‌లు తిమ్మప్పచౌదరి,దండు సత్యనారాయణ. మాజి వైస్ ఎంపిపి చిత్తప్ప,వన్నూరుస్వామి, వెంకటేశులు, లింగన్న, భీమప్ప,తదితరులు పాల్గొన్నారు.

పలు కేసుల్లో పట్టుబడ్డ ద్విచక్ర వాహనాలు వేలంపాట...

కణేకల్లు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:

కణేకల్లు సబ్‌స్టేషన్ పరిధిలో పలు అక్రమ కేసుల్లో పట్టుబడ్డ ద్విచక్ర వాహనాలను ఈనెల 28న బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు కణేకల్లు సబ్ ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కణేకల్లు సెబ్ స్టేషన్ నందు పట్టుబడిన ద్విచక్ర వాహనాలను ఈనెల 28వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు కణేకల్లు సెబ్ స్టేషన్ నందు బహిరంగ వేలం వేయబడునని, ఆశక్తిగలవారు ఆధార్ జిరాక్స్ మరియు ముందస్తు రుసుము రూ.3వేలు చెల్లించి వేలంపాటలో పాల్గొనాల్సిందిగా ఆయన తెలిపారు.

శివమాలాధారణ స్వాముల పూజల్లో పాల్గొన్న బండి.....

రాయదుర్గం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:

శివుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న బండి క్రిష్టప్ప..

శివ మాలాధారణ స్వాములు రాయదుర్గం పట్టణంలో నిర్వహించిన శివుడి భారీ ఊరేగింపు కార్యక్రమంలో రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప పాల్గొని శివుడికి ప్రత్యేక పూజలు చేయించారు. సోమవారం రాయదుర్గం పట్టణంలో మాలాధారణ శివ స్వాములు శివుడు చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించి వెండి రథం పై స్వామి వారిన ఊరేగించారు. శివస్వాముల ఆహ్వానం మేరకు ఆయన ర్యాలీలో పాల్గొని వినాయకసర్కిల్‌లో శివుడికి పూజలు చేయించారు. పూజలు అనంతరం స్వాములు కోరిక మేరకు అర్చకుల చేతుల మీదుగా వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులను సన్మానించారు.

పాల్‌మెర్సీ రాణి సేవలు చిరస్మరణీయం..

గుమ్మఘట్ట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:

పాల్ మెర్సీ రాణి ఫైల్‌ఫోటో

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయిని, సామాజిక సేవకురాలు పాల్‌మెర్సీ రాణి సేవలు చిరస్మరణీయమని చర్చ్ కమిటి అధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహిత చల్లాకిషోర్ చౌదరిలు పేర్కొన్నారు. ఆదివారం ఆమె 28వ వర్ధంతిని పురస్కరించుకొని సిఅండ్ఐ, జియమ్ చర్చ్‌లో వర్ధంతి సమావేశంలో ప్రజా-సేవకు ముందుకు రావవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవజనులు, రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయులు ఎస్‌డి.పాల్‌రాజు సతీమణి ఉపాధ్యాయురాలు మెర్సీరాణి సంస్మరణ దినోత్సవం పురస్కరించఉకొని చర్చ్‌లోని విశ్వాసులకు ప్రేమ విందు(భోజనాలు) ఏర్పాటు చేశారన్నారు. పాల్ రాజు, మెర్సీ రాణిలకు స్వభావ సిద్ధంగా పిల్లలు లేరని, విద్యార్థులే తమ పిల్లలుగా భావించి చదువు చెప్పి, పుస్తకాలు, ఫీజులు చెల్లించి, విద్యాదానం అన్నిధానాల కన్నా గొప్పదానంగా బావించి వారు చేసిన సేవ నేటటి తరం వారు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్స్ డిఎన్ పాల్, ఐసయ్య, రోజ్జీ రాజేష్, అర్జర్, జ్ఞాన, కుటుంబ సభ్యులు పిజికల్ డైరెక్టర్ కిరణ్‌చౌదరి, విద్యుల్లత, సెలిన చౌదరి, స్వరూప్, బ్యాంక్ లోకేష్, నవీన్‌నిశ్చల్, సునీల్, రవికుమార్, రఘు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఏకలవ్య విగ్రహ నిర్మాణ పనులు పరిశీలన

కంబదూరు,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని పావగడ రోడ్డు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఏకలవ్య విగ్రహ నిర్మాణ పనులను ఎరుకల సంఘం మండల అధ్యక్షులు సుబ్బరాయుడు సోమవారం కమిటీ సభ్యులతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకలవ్య విగ్రహ నిర్మాణ పనులను చేపట్టడానికి దాతలు ముందుకు రావాలని కోరారు.పనులన్ని పూర్తి అయితే త్వరలోనే విగ్రహావిష్కరణ కార్యక్రమం చేపడతామని తెలిపారు.వెంకటేశ్వరప్ప, దుర్గప్ప,తిరుపాల్, ఈరన్న,మర్రిస్వామి,రామన్న తదితరులు పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న దృశ్యం

40 ఏళ్ల టిడిపి పాలనలో అభివృద్ధి నిల్

-గడపగడపకు మన ప్రభుత్వంలో విమర్శలు

హిందూపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

పథకాలను వివరిస్తున్న వేణురెడ్డి

హిందూపురం నియోజకవర్గంలో 40 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ గెలుస్తూ వచ్చినప్పటికి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పర్చకుండా ప్రజలను ఆ పార్టీ మోసం చేసిందని వైసిపి నాయకులు గుడ్డం పల్లి వేణురెడ్డి ఆరోపించారు. మండలంలోని మలుగూరులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ నవరత్నాల పథకాలను, ఏపికి మరలా సిఎంగా జగన్ ఎందుకు కావాలంటే అని వివరించారు. నియోజకవర్గంలో ఇప్పటికీ సరిగా రోడ్లు సౌకర్యాలు, తాగునీటి వసతి లేదని విమర్శించారు. స్థానికంగా వుంటానని ఎన్నికల్లో హామి ఇచ్చిన బాలకృష్ణ గెలిచిన తరువాత ఏడాదికోమారు చుట్టపు చూపుగా వచ్చి వెళుతున్నాడన్నారు. ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరామ్‌రెడ్డి, మండల కన్వీనర్ రాము, జెసిఎస్ కన్వీనర్ గిరి, స్థానిక సర్పంచు, తదితరులు పాల్గొన్నారు.

అనంతకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

సభకు వెళుతున్న దృశ్యం

హిందూపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

అనంతపురంలో సోమవారం జరిగిన కాంగ్రెస్ సభకు హిందూపురం నుండి ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలాజీమనోహర్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. నెహ్రూ, ఇందిరాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి బస్సులు, కార్లలో వెళ్లారు.

హిందూపురం ఎంపి టికెట్ రేస్‌లో ఉన్నా

- విష్ణువర్ధన్‌రెడ్డి

హిందూపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

హిందూపురం బిజెపి ఎంపిగా పోటీ చేయాలన్న తన ఆకాంక్షను పార్టీ అధిష్టానానికి విన్నవించానని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి వెల్లడించారు. సోమవారం హిందూపురం వచ్చిన సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పొత్తులు వున్నా లేకపోయినా తాను స్థానికుడైనందున పోటీకి సిద్ధంగా వున్నానన్నారు. పరిపూర్ణానందస్వామి కూడా టికెట్ ఆశిస్తున్న విషయంపై మాట్లాడుతూ ఎవరైనా ఆశించవచ్చన్నారు.

పైప్‌లైన్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన మెట్టు

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:

భూమి పూజ చేస్తున్న మెట్టు గోవిందరెడ్డి....

మండల పరిధిలోని గొడిశెలపల్లి గ్రామంలో సర్పంచ్ రాళ్ల రామలక్ష్మమ్మ ఆధ్వర్యంలో సోమవారం జలజీవన్ మిషన్ నిధులతో ఇంటింటికి మంచి నీరు అందిచేందుకు పైప్‌లైన్ నిర్మాణ పనులకు వైకాపా నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి చేతుల మీదుగా భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ త్వరితగతిన పైప్‌లైన్ నిర్మాణ పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని నిర్వాహకులకు సూచించారు. జలజీవన్ మిషన్ పథకం క్రింద ప్రతి ఇంటి ఇంటింటికి త్రాగునీటి కోసం జల జీవన్ మిషన్ ఇంటింటికి మంచినీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, జిల్లా స్టిరింగ్ కమిటి సభ్యులు రవీంద్రనాథ్‌రెడ్డి, శివరారెడ్డి, సింగల్ విండో ప్రెసిడెంట్ బండి వెంకటరెడ్డి, వైస్ సర్పంచ్ నారాయణ, విద్యాకమిటి ఛైర్మెన్ వన్నూరుస్వామి, రామకృష్ణరెడ్డి, అశోక్, శారద, బండి భీమరెడ్డి, తమ్మినేని బీమిరెడ్డి, కురుబ ఆంజినేయ, మాజీ ఎంపిటిసి సభ్యులు ఎర్రిస్వామి, మంజునాథ్, రమేష్, గుడ్డం రామిరెడ్డి, టైలర్ మల్లికార్జున, రాజుల రామిరెడ్డి, జ్ఞానమూర్తి, ఆచార్య, శివనడపన్న, జంభన్న, కురుబ రమేష్, బసవరాజు, కె.దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

వచ్చే నెల 6వ తేదీన సర్వసభ్య సమావేశం...

రాయదుర్గం రూరల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:

ఎంపిడిఓ టి.అల్లాబకాష్

రాయదుర్గం మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం వచ్చే నెల 6వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ టి.అల్లాబకాష్ తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి సంబంధిత ప్రతిశాఖ అధికారులు తప్పకుండా హాజరుకావాలని లేనియడల చట్టరిత్యా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అధికారులకు ఆయన సూచించారు. మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, పంచాయితీ సర్పంచులు, ఎంపిటిసిలు హాజరు కావాలని ఆయన తెలిపారు.

కార్యకర్తల మనోభావాలను తెలుసుకొని కార్యకర్తలు పడుతున్న బాధలను గుర్తించండి

- ఉమామహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఉమామహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గంలో టిడిపి కార్యకర్తల

03ATP26_03ATP26.qxd 26-02-2024 PM 11:08 Page 1

దేశానికి ఫెయిల్యూర్ పిఎం నరేంద్రమోదీ

- మత విధ్వేషాలను రెచ్చగొడుతున్న బిజెపి ప్రభుత్వం - జగన్ పాలనలో లక్షల కోట్ల అప్పు మిగిలింది..

- అటు మోదీని ఇటు జగన్ ఇంటి పంపితేనే దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

అనంతపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త బ్యూరో

అటు దేశాన్ని ఇటు రాష్ట్రాన్ని ప్రధాని నరేంద్రమోదీ, సీఎం జగన్ లక్షల కోట్ల అప్పుల్లో ముంచేశారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ విమర్శించారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగన్, అనంతపురం సత్యసాయి జిల్లా కార్యదర్శులు జాఫర్, వేమయ్య యాదవ్‌లతో కలసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వ ఓటర్లను ప్రలోభావితం చేసేందుకు మతి విధ్వేషాలను రెచ్చగొడుతున్నారని మండి పడ్డారు. ప్రధాని నరేంద్రమోదీ పక్కా బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తూ ప్రతిపక్ష పార్టీల నాయకులను బెదిరిస్తున్నాడని ఆరోపించారు. ఆ క్రమంలోనే ఎన్డీయే ఊకటమిలో చేరాలని సాక్షాత్తు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను జైలుకు పంపిస్తానని బెదిరించడంతోపాటు దేశ వ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలను చీల్చే ప్రయత్నం చేస్తున్నాడని మోదీపై ధ్వజమెత్తారు. ప్రజలు ఆలోచించాలని చేతగాని దద్దమ్మలను ఎమ్మెల్యే, ఎంపిలుగా చేస్తే మరోసారి ఇదే దుర్గతి పడుతుందని అలాంటి వారిని ఓడించేందుకు తమ ఇండియా కూటమితో కలిసి రావాలని రామకృష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, కార్యదర్శివర్గ సభ్యులు శ్రీరాములు, కేశవరెడ్డి, నారాయణస్వామి, రమణ, సంతోష్‌కుమార్, రాజేష్‌గౌడ్, కుళ్లాయిస్వామి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ద్విచక్రవాహనాన్ని డీ కొన్న మహేంద్ర ఎక్స్‌యూవీ వాహనం

- ఒకరి మృతి మరోకరికి తీవ్రగాయాలు

పామిడి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

కర్నూలు నుండి అనంతపురం వైపు వేగంగా దూసుకొచ్చిన మహేంద్ర ఎక్స్‌యూవీ వాహనం ముందు వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని డీ కొనటంతో అక్కడిక్కడే ఒకరు మృతి చెందగా మరోకరు తీవ్రంగా గాయపడ్డ సంఘటన సోమవారం ఉదయం మిడుతూరు -గజ రాంపల్లి 44వ జాతీయ రహదారిపై చోటు చుసుకుంది. సంఘటనకు సంబందించి స్థానికుల కథనం ప్రకారం వివరాలిలా వున్నాయి.. మండల పరదిలోని జి.కొట్టాల గ్రామానికి చెందిన శివానంద (22) తన సమీప బందువు నీలూరు గ్రామానికి చెందిన సురేష్ ఇరువురూ కలిసి వారి చిన్నాన్న కుమారుడి కేశకండన తరువాత జరుగుతున్న జాతరకు గుత్తిలో కూర గాయాలను తీసుకుని ద్విచక్రవాహనంలో గ్రామానికి వస్తుండగా కర్నూలు నుండి అనంతపురం వైపు వేగంగా దూసుకొచ్చిన మహేంద్ర ఎక్స్‌యూవీ వాహనం డీ కొనటం జరిగిందన్నారు. ప్రమాదంలో శివానంద అక్కడికక్కడే మృతి చెందగా సురేష్ తీవ్రంగా గాయపడ్డాడని తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి శివానంద మృతదేహాన్ని పోస్టుమార్టం నిమితం పామిడి ప్రభుత్వాసుపత్రికి తరలించగా తీవ్రంగా గాయ పడ్డ సురేష్ ఆదే హాస్పిటల్ నందు వైద్యసేవలను పొందుతున్నారు. సంఘటనకు కారకులైన కర్నూలుకు చెందిన హైకోర్టు అడ్వకేట్ మునిందర్ తన మహేంద్ర ఎక్స్‌యూవీ వాహనంలో వైగంగా దూసు కెళ్ళటమే కారణమని స్థానికులు వాఖ్యానిస్తున్నారు. ప్రభుత్వాసుపత్రిలో మృతుడు శివానంద తల్లి దండ్రులు, బందువులు చేసిన రోదనలు పలువరికి కంటతడి పెంటించింది. తన మహేంద్ర ఎక్స్‌యూవీ వాహనంతో ద్విచక్ర వాహనాన్ని డీ కొట్టి వాహనాన్ని నిలుపకుండా వెళ్ళిపోతున్న కర్నూలుకు చెందిన మునిందర్‌ను బెంగుళూరు వైపు వాహనంలో వెళ్తున్న మహిళలు గార్లదిన్నె మండల కల్లూరు వద్ద నిలిపివేసి పామిడి పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి అప్పగించటం గమనార్హం. జరిగిన సంఘటనపై మృతుని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నారు.

మృతి చెందిన శివ

మృతదేహానికి పూల మాల వేస్తున్న టిడిపి యువనాయకులు రామ్‌తేజ్‌గౌడ్.

సురేష్ తల్లికి ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న వైసీసీ బెల్లాల రమణారెడ్డి, వెంకట్రామిరెడ్డి

కన్నుల పండువగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం

పామిడి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయం నందు దేవస్థానం ధర్మకర్తల మండలి కమిటీ సభ్యులు, శివదీక్ష స్వాముల ఆధ్వర్యంలో సోమవారం శ్రీ ప్రసన్న పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం వేలాదిమంది భక్తుల మధ్య కన్నుల పండువగా సాగింది. దేవస్థానం వేద పండితులు ఉదయం శ్రీ గణపతి ధుర్గా సహిత శ్రీ రుద్రస్వాహాకార హోమాన్ని చేపట్టిన అనంతరం అభిజిత్ లగ్నం నందు శ్రీ ప్రసన్న పార్వతీ శ్రీ భోగేశ్వరస్వాముల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి వేదమంత్రాలను వల్లిస్తూ శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవాన్ని చేపట్టారు. కళ్యాణోత్సవానికి విరివిగా తరలి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టి స్వాముల వారి కృపకు పాత్రులవుతూ తీర్థప్రసాదాలను స్వీకరించారు. శ్రీ ప్రసన్న పార్వతీ శ్రీ భోగేశ్వరస్వాములను దర్శించుకునేందుకు వచ్చిన భక్తుల రద్దీతో దేవాలయం కిటకిట లాడంది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి క్రిష్ణయ్య, ధర్మకర్తల మండలి కమిటీ చైర్మన్, సభ్యులు, అర్చకులు సోమశేఖర్‌శర్మ, రాముస్వామి, అనీల్ స్వామి, చంద్రస్వామి, శివదీక్ష స్వాములు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

మా ఇంటి స్థలాలు మాకు ఇప్పించండి మహా ప్రభో..

- మొరపెట్టుకున్న దళితులు

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

నారాయణపురం ఇందిరమ్మ కాలనీలో ప్రభుత్వం తమకు కేటాయించిన ఇంటి స్థలాలను కబ్జా దారుల నుంచి తమకు ఇప్పించాలని పలువురు దళితులు మొరపెట్టుకున్నారు. సోమవారం విలేకరుల వద్ద తమకు కేటాయించిన ఇళ్లపట్టాలను చూపుతూ న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానికంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు ఓబుళపతి అనే వ్యక్తి దళితులు అన్న చిన్న చూపుతో తమను కాలనీలో ఇల్లు కట్టుకోకుండా అడ్డుపడుతూ వస్తుండేవాడని, చివరికి తమ ఇంటి స్థలాలపై నకిలీ పట్టాలు పుట్టించి విక్రయించాడన్నారు. అయ్యా ఇదేమనే అడిగితే మీకు దిక్కున చోట చెపుకోమని ఓబుళపతి బెదిరిస్తున్నాడని, దళితులమైన తమకు ఎలాంటి అండ అదుపు లేదని ప్రభుత్వమే తమకు న్యాయం చేయాలని బాధితులు నరసింహమూర్తి, నాగరాజు, రామలక్ష్మి వాపోయారు.

సమస్యను వివరిస్తున్న నారాయణపురం ఇందిరమ్మ కాలనీ దళితులు

స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ క్రికెట్ కప్ మ్యాచ్‌లు ప్రారంభం

మాంచో ఫెర్రర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

మాట్లాడుతున్న ఎస్పి దృశ్యం

అనంతపురం క్లాక్‌టవర్, సిబ్రవరి 26, ప్రభాతవార్త: అనంతపురం స్పోర్ట్స్ ఆకాడమీలో సోమవారం అనంతపురం క్రికెట్ గ్రౌండ్‌లో పోటిలను అనంతపురం జిల్లా ఎస్పీ అన్బు రాజన్, ఆర్డీటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంచో ఫెర్రర్, ఏపీడబ్ల్యూజేయూ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి ప్రారంభించారు. అనకాపల్లి వర్సెస్ కర్నూలు జట్ల మధ్య మ్యాచ్‌లో టాస్ గెలచి కర్నూల్ బ్యాటింగ్ ఎంచుకుంది. 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 114 పరుగులు చేశారు. అనకాపల్లి 14 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 118 పరు గులు చేశారు. అనకాపల్లి 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. బి గ్రౌండ్‌లో బద్వేల్ వర్సెస్ రాజంపేట జట్ల మధ్య మ్యాచ్‌లో టాస్ గెలచి బద్వేల్ బ్యాటింగ్ ఎంచు కుంది. 15 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 98 పరుగులు చేశారు. రాజంపేట 8 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 101 పరుగులు చేశారు. అంజనేయులు 14 బంతుల్లో నాలుగు పోర్లు, ఐదు సిక్స్‌లతో 51 పరుగులు చేశారు. రాజంపేట 7 వికెట్ల తేడాతో గెలచింది. వైజాగ్ సిటీ వర్సెస్ సత్యసాయి జిల్లా జట్ల మధ్య మ్యాచ్‌లో టాసన గెలచి వైజాగ్ బ్యాటింగ్ ఎంచుకుంది. 14 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 111 పరుగులు చేశారు. సత్యసాయి జిల్లా జట్టు 13.1 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 115 పరుగులు చేశారు.

కన్నీటి పర్యంతమైన వాల్వ్ ఆపరేటర్లు

ప్రజల దగ్గర తిట్లు తినలేమంటూ స్పందనలో వినతి

అనంతపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

నగర ప్రజలకు నీళ్లు అందించడంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా తాము తిట్లు తినలేమని ఇప్పటికైనా అధికారులు స్పందించి మోటార్లు బాగుచేయించి నీళ్లు అందించేందుకు కృషి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సోమవారం అనంతపురం నగరపాలక సంస్థలోని స్పందన కార్యక్రమంలో వాల్వ్ ఆపరేటర్లు కన్నీతో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు ఎన్నో ఏండ్లుగా నగరంలో వాటర్ సప్లైలో వాల్వ్ ఆపరేటర్లుగా పని చేస్తున్నామని మూడు మోటార్లతో నగర ప్రజలకు నీళ్లు అందించే భాగంలో ఒక్క మోటార్‌తో నీళ్లు అందించడం చాలా కష్టమన్నారు. అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా తాము ప్రజలనుండి తిట్లు తింటున్నామని ఇది సరైన పద్ధతికాదంటూ ఇప్పటికైనా మున్సిపల్ ఆఫీస్ అధికారులు, పాలకవర్గం ప్రజల కోసం కృషి చేసి మోటార్లు బాగుచేయించాలన్నారు. లేని పక్షంలో నీళ్లకోసం ప్రజలు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటారని, వాల్వ్ ఆపరేటర్‌లను గుర్తించాలని ఇంజనీరింగ్ కార్మికులు ప్రజల కోసం 24 గంటలు కృషి చేస్తున్నామని, అనంతపురం ప్రజలకు మున్సిపల్ అధికారులు, పాలకవర్గమే సమాధానం చెప్పాలని మమ్మల్ని దొంగల్లా చూపించవద్దని వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు. మోటార్లను తొందరగా బాగుచేయించాలని, డ్యాం నుంచి వచ్చేనీళ్లు ఇచ్చేదని మోటార్లు రిపేర్లు చేయించకుండా, ట్యాంకులు నింపకుండా వాల్వ్ ఆపరేటర్లు పనిచేయలేదు అనడం సరికాదన్నారు. తొందరగా ప్రజలకు నీళ్లు అందించే వైపు కృషి చేయాలని లేని పక్షంలో ప్రజలతోపాటు మేముకూడా ఆందోళన చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏటిఎం నాగరాజు, ఇంజనీరింగ్ జిల్లానాయకులు వి.యస్. రాయుడు, నగర అధ్యక్షుడు ఓబులపతి, ప్రధానకార్యదర్శి మురళిమోహన్, ట్రెజరర్ పోతులయ్య, ఇంజనీరింగ్ సెక్షన్ వాల్వ్ ఆపరేటర్స్, కార్మికులు పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

ధర్మవరం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనుల ప్రారంభం

మొదటిపేజి తరువాయి... అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమం పెద్దఎత్తున జరిగింది. ఈ సందర్భంగా ప్రధాని చేసిన ఉపన్యాసంలో వికసిత భారత్ తమ లక్ష్యమన్నారు. స్థానిక రైల్వే స్టేషన్ అధికారి మాట్లాడుతూ రైల్వే స్టేషన్ల ఆధునీకరణలో భాగంగా ధర్మవరం స్టేషన్ అధునాతన సౌకర్యాలతో రూపుదిద్దుకుంటుందని తెలిపారు. ప్రయాణీకులకు అహ్లాదాన్నిన ఇచ్చే రీతిన రైల్వే స్టేషన్ ఆధునీకరించబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు అంబటి సతీష్ కుమార్, అంబటి బదరీనాథ్, అరవిందరెడ్డి, డిష్ రాజు, తుంపర్తి పరమేష్, సూర్యనారాయణరెడ్డి, దుస్సా కృష్ణ, నబీరసూల్, నారాయణస్వామి, పుల్లయ్యలతో పాటు పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి రోజూ ఉపాధి పనుల నివేదికలు అందించండి

మొదటిపేజి తరువాయి... పాల్గొన్న జిల్లా కలెక్టర్ డిఆర్‌ఓ కొండయ్య, గ్రామ, వార్డు, సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, డిపిఓ విజయ్‌కుమార్, వివిధ శాఖల అధికారులతో కలసి జిల్లా నలుమూలల నుండి విచ్చేసి ప్రజలకు 214 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, స్పందన సమస్యలను ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కారం చూపాలని ఆదేశించారు. అర్జీలు ఎస్ఎల్ఎలోకి వెళ్ళకుండా నిర్లిప్తతను విడనాడి గడువులోపు పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలను ఈ నెల 29లోపు పూర్వయిన వాటిని స్థానిక ఎమ్మెల్యేల అనుమతితో పండుగ వాతావరణంలో ప్రారంభించాలన్నారు. రైతుభరోసా కేంద్రాలు 72, గ్రామ సచివాలయాలు 68, డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌లు46 భవనాలు మొత్తం 188 ఉన్నాయని వాటి ప్రారంభోత్సవ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఎన్నికల క్షేములను మంగళవారం లోగా పూర్తిచేయాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల అధికారులను ఆదేశించారు.

కళ్యాణదుర్గంను అభివృద్ధి చేస్తా..

మొదటిపేజి తరువాయి... చేశారని ఎన్నో చెరువలకు నీరు అందించారన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఘనత చంద్రబాబుదేనన్నారు. ఆరు నెలల్లో గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను అన్నింటిని నెరవేరుస్తామన్నారు. పేద ప్రజల అభివృద్ధి కోసం చంద్రబాబునాయుడు తన మేనిఫెస్టోలో ఆరు హామీలను ఇవ్వడం జరిగిందన్నారు. ఆ హామీలను తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నెరవేర్చడం జరుగుతుందని పేర్కొన్నారు. టిడిపి నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. గ్రామాల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని వాటిని మరమ్మత్తులు చేపించే బాధ్యత తాను తీసుకుంటానని సురేంద్రబాబు స్పష్టం చేశారు. గత ప్రభుత్వాలలో కళ్యాణదుర్గంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చుతుందని తెలిపారు.

రూ.17 కోట్లతో హిందూపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి

మొదటిపేజి తరువాయి... పక్కన ఎస్కలేటర్, ఎగ్జిక్యూటీవ్ లాంజ్, వెయిటింగ్ హాల్, తదితర వాటిని నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వైసిపి స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి కురుబ దీపిక మాట్లాడుతూ గతంలో తాము రైల్వే ఉన్నతాధికారులకు, కేంద్ర ప్రభుత్వానికి పురం రైల్వేస్టేషన్ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని వినతిపత్రం ఇచ్చాని కేంద్రం స్పందించి నిధులు విడుదల చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, కెవి చలపతి, బెంగుళూరుకు చెందిన రైల్వే ఉన్నతాధికారి రాజీశ్‌శర్మ, కమరియల్ ఇన్‌స్పెక్టర్ సోమప్ప, చీఫ్ కమర్షియల్ క్లర్క్ ఆనంద్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సతీష్‌రెడ్డి, లైఫ్ వరల్డ్ ఉదయ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు ప్రధానమంత్రి నరేంద్రమోడీకి కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నికలు సమీపిస్తున్న వేళ శంకుస్థాపనలా

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ నియోజకవర్గం నారాయణపురం గ్రామ పంచాయతీలో ఇందిరమ్మకాలనీలో జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత సోమవారం మాటామంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి గడిచిన 56 నెలలుగా అర్బన్ నియోజకవర్గం అభివృద్ధిని గాలికి వదిలేసి తీరా ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజలను మోసం చేయడానికి శంకుస్థాపనలు చేస్తున్నాడన్నారు. తడకలేరు వంకపై బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టాలని నారాయణపురం పంచాయతీ ఇందిరమ్మ కాలనీవాసులు ఎమ్మెల్యేకు అనేకమార్లు విన్నవించినా ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం ఎన్నికల సమీపిస్తుండడంతో హడావుడిగా బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఐదారు నెలల్లో పూర్తి చేస్తామంటు న్నారు. కేవలం ప్రజలను ఏమార్చి మరొక్కసారి గెలవడా నికి చూస్తున్నాడే తప్పా నిజంగా అనంతపురం నగరాన్ని అభివృద్ధి చేయాలన్న చిత్తశుద్ధికా నీ లేదని ఆమె పేర్కొ న్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టబోయేది జనసేన, టిడిపి ఉమ్మడి ప్రభుత్వమేని కనుక ప్రజలు జనసేన, టిడిపికి ఓట్లు వేసి ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఈ కార్య క్రమంలో వీర మహిళలు, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న పెండ్యాల శ్రీలత

సమిష్టిగా పనిచేసి సమర శంఖం పూరిద్దాం - జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన, టిడిపి నాయకులు సమిష్టిగా పనిచేసి సమర శంఖం పూరిద్దామని జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ డివిజన్ స్థాయి నాయకులకు పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని పలు డివిజన్ల నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా టిసి వరుణ్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిఓ జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ సిద్ధాంతాలను తీసుకెళ్లడంతో పాటు జనసేన-టిడిపి ఉమ్మడి కార్యాచరణతో ముందుకెళ్లాలన్నారు. స్థాని ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి అన్ని విధాలుగా జనసేన అండగా వుంటుందని భరోసా కల్పించాలన్నారు. మీకు అని న్న వేళలా తాను అందుబాటులో వుంటానని, 2024 ఎన్నికల్లో జనసేన, టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని టిసి వరుణ్ పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదలి బాబురావు, జిల్లా కార్యదర్శులు కిరణ్‌కుమార్, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శి హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్

కడియాల అనిల్‌కుమార్‌కు పిహెచ్‌డి పట్టా

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

రాయదుర్గం పురపాలక సంఘంలోని ఇందిరాగాంధీ పుర పాలక ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేయు కడియాల అనిల్ కుమార్ శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం వారు జారీ చేసిన ఎస్‌కెయు రిసెట్-2016లో 2వ ర్యాంకు సాధించి ఆర్థిక శాస్త్ర విభాగంలో పార్ట్‌టైంలో పిహెచ్‌డిలో ప్రొఫెసర్ డా.జి.వెంకట నాయుడు పర్యవేక్షణలో అనంతపురం జిల్లా- ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఆర్థిక వృద్ధి, అభివృద్ధిలో చిన్న తరహా పరిశ్రమల పాత్ర అను అంశంపై పరిశోధనా గ్రంథం సమర్పించడం జరిగింది. అందుకు శ్రీకృష్ణదేవరాయ విశ్వ విద్యాలయం పరిశోధనా విభాగం కడియాల అనిల్‌కుమార్‌కి ఆర్థిక శాస్త్ర విభాగంలో పిహెచ్‌డి పట్టాను ప్రధానం చేయడం జరిగింది.

కడియాల అనిల్‌కుమార్

ప్రాథమిక చికిత్సపై శిక్షణ సదస్సు

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ఇండియన్ రెడ్ క్రాస్ అనంతపురం ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు ప్రగతి పథం అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రాథమిక చికిత్సపై శిక్షణా తరగతులు మూడు రోజుల ఎపాటు నిర్వహిస్తామని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణలో ప్రమాదాలు జరిగిప్పుడు ప్రాథమికంగా చికిత్స ఎలా అందించి ప్రాణాపాయస్థితి నుండి తమను తాము ఇతరులను కాపాడుకోవడానికి ఈ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఆర్ఎంపిలు, ఫ్యాక్టరీలు, కంపెనీల్లో పనిచేసే ఉద్యోగులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, కళాశాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ అనంతరం వారికి సెయింట్ జాన్ అంబులెన్స్ అసోసియేషన్ న్యూ ఢిల్లీ నుండి ఉత్తీర్ణత దృశపత్రం అందించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల వారు 7569979322, 9390982098కు ఫోన్ చేసి మార్చి 5లోపు తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలియచేశారు.

బీసీలకు రాజకీయ వేదిక తెలుగుదేశం పార్టీనే

మొదటిపేజి తరువాయి... అప్రతిహాసంగా కొనసాగుతూ వారికి వెన్నెముకలా నిలబడిందని, గతంలో ఎన్‌టి రామారావు, చంద్రబాబు పార్టీలోను, ప్రభుత్వంలోను బీసీలకు పెద్దపీట వేశారన్నారు. వారి క్యాబినెట్‌లో బీసీలకు సముచిత స్థానం కల్పించాడని అన్నారు. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వంలో బీసీలు అలంకార ప్రాయంగా ఉన్నారే తప్పా వారి అధికారాలను, పెత్తనాలను కొంతమంది రెడ్లే అనుభవిస్తున్నారని అన్నారు. వైసీపీ కేవలం నలుగురు రెడ్ల ప్రభుత్వంమేనని అందులో వైయస్. జగన్‌మోహన్‌రెడ్డి, వైవి.సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల రామక్రిష్ణారెడ్డి ఈ నలుగురే ఈ రాష్ట్రాన్ని పాలిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన 160స్థానాలు గెలుచుకొని బీసీల రాజ్యం స్థాపిస్తుందన్నారు. బీసీలకు రాజాధికారం టిడిపితోనే సాధ్యమన్నారు. గత ఐదు సంవత్సరాలుగా బీసీలపై అనేక తప్పుడు కేసులు పెట్టించి ఎంతో మందిని పొట్టన పెట్టుకుందన్నారు. బీసీల ప్రభుత్వం వచ్చిన తర్వాత బీసీలకు గతంలో అములు చేసిన ఆదరణ పథకం మళ్లీ కొనసాగిస్తామని, వారికి పార్టీ వెన్నెముకలా ఉంటుందన్నారు.

మెట్టుకి ఓటమి భయం పట్టుకుంది....

కాలవ శ్రీనివాసులకు టికెట్ ప్రకటించినప్పటి నుండి మెట్టు గోవిందరెడ్డికి ఓటమి భయం పట్టుకుందని కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. దీంతోనే దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆయన ఏమిచేయాలో తోచక ఏహోదా లేకున్నా ఆర్పీలతో సమావేశం ఏర్పాటు చేసుకున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంతు, అన్ని మండలాల బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వై.ఎస్.జగన్, చంద్రబాబులు బిజెపితో దోస్తీకి ఎందుకు వెంపర్లాడుతున్నారు

మొదటిపేజి తరువాయి... అని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా విషయంలో కానీ, విశాఖ ఉక్కు విషయంలో కానీ, రాష్ట్ర విభజన హక్కు విషయంలో కానీ ఏమైనా స్పందించారా అని ఆమె ప్రశ్నించారు. అటు సీఎంగా చంద్రబాబు ఉన్నప్పుడు ప్రత్యేక హోదా విషయంలో స్పందించ లేదన్నారు. జగన్ కూడా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నో హామీలు ఇచ్చాడని ఎంపిలను గెలిపిస్తే.. కేంద్రం మెడలు వంచుతానన్నారు కానీ ఏ ఒక్కటీ చేయలేదన్నారు.

వైఎస్.జగన్, చంద్రబాబులు బిజెపికి బానిసగా మారారు :

రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రబాబునాయుడులు భారతీయ జనతా పార్టీకి బానిసలుగా మారారని రాష్ట్ర అభివృద్ధి గురించి పట్టించు కోలేదని, వారితో లోలోపల, ప్రత్యక్షంగా పొత్తుల కోసం వెంపర్లాడాల్సిన అవసరం ఏముందని, ఏపి కాంగ్రెస్ చీఫ్ షర్మిల ధ్వజమెత్తారు. చంద్రబాబు, జగన్‌రెడ్డిలు, బిజెపికి ఎందుకు బానిసలుగా మారారో అన్నది ప్రజలకు సమాధానం చెప్పాలని, సమాధానం చెప్పిన తర్వాతనే ప్రజలను ఓట్లు అడగాలని ఆమె డిమాండ్ చేశారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి కాలంలో రాష్ట్రంలో రైతులకు స్వర్ణయుగం

04ATP26_04ATP26.qxd 26-02-2024 PM 11:04 Page 1

రూ.10.81 కోట్లతో గుత్తి రైల్వేస్టేషన్ ఆధునీకరణ

- వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడి - శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే వైవిఆర్

గుత్తి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

బ్రిటీష్ హయాలంలో ప్రారంభించిన గుత్తి రైల్వేస్టేషన్ రూపురేఖలు మారనున్నాయి. ప్రయాణీకులకు సౌకర్యవంతంగా ఆకర్షనీ యంగా రూపొందించేందుకు అమృత్ స్టేషన్ స్కీం పథకం మేరకు 10.81 కోట్ల అంచనాతో చేపట్టిన అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్రమోడి వర్చువల్ విధానంలో నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రైల్వే బుకింగ్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మధు సూదన్‌గుప్తాతో కలిసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైవిఆర్ మాట్లాడుతూ అదనంగా ప్లాట్‌ఫారం ఏర్పాటు, ప్రయాణీకుల సౌకర్యార్థం విశ్రాంతి గదులు, లిఫ్ట్ విస్తరణ పనులు, ముఖద్వారం ఆధునీక రణ, తదితర అభివృద్ధి పనులు చేపట్టడం హర్షనీయమన్నారు. ప్రజలు, ప్రయాణీకుల రక్షణ, సౌకర్యాల పట్ల రైల్వే శాఖ కనబరుస్తున్న శ్రద్ధ అభి నందనీయమన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పలు ఉన్నత పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. దాదాపు దశాబ్దంపై బడి ఎదురుచూస్తున్న శభతరుణం అమలుకు నోచుకోవడంతో రైల్వే వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈ కార్య క్రమంలో సీనియర్ డిఎంఇ రమేష్, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ సంజీ వకుమార్, స్టేషన్ మేనేజర్ సురేష్‌బాబు, వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ మీనా కుమారి, ఉమెన్ వెల్ఫేర్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ రేవతి, రైల్వే డాక్టర్ జయలక్ష్మి, ముకింగ్ ఆఫీస్ సూపర్‌వైజర్ శ్రీనివాసులు, మజ్దూర్, కార్మిక అనుబంధ సంఘాల నేతలు, మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్‌చైర్మన్ వరలక్ష్మియాదవ్, వైకాపా ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, గుత్తి, పామిడి ఎంపిపిలు విశాలాక్షి, భోగాతి మురళీరెడ్డి, వైకాపా కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు శివ, ఫారుక్, వరదరాజులు, వెంకట సుబ్బయ్య, అరవింద్, జిల్లా నాయకులు క్రషర్ మధు సూదన్‌రెడ్డి, సివి రంగారెడ్డి, గురు, జిఎం బాష, భీమలింగ, రంగనాయకులు, సచివాలయం కన్వీనర్లు రంగస్వామి, సుభాష్‌రెడ్డి, గుత్తికోట సంరక్షణ సమితి చైర్మన్ విజయ భాస్కర్, పెద్దఎత్తున ఉపాధ్యాయులు, విద్యార్థులు, రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

స్టేషన్ అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరిస్తున్న దృశ్యం

గుత్తి స్టేషన్ ఆధునిక నమూనా

ఎమ్మెల్యే చేతుల మీదుగా రూ.10.95 కోట్ల అభివృద్ధి పనులు

: నిట్టూరు, లక్ష్మంపల్లి, చందనలో స్థానిక పాలనా భవనాలు ప్రారంభం : రాయలచెరువు-డోన్ మధ్య రోడ్డు నిర్మాణానికి చందనలో శ్రీకారం

లక్ష్మంపల్లిలో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

చందనలో హెల్త్‌క్లినిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

నిట్టూరులో రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

చందనలో రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే పెద్దారెడ్డి

యాడికి(తాడిపత్రి),ఫిబ్రవరి26,ప్రభాతవార్తః యాడికి మండలంలో దాదాపు రూ. 10.95 కోట్ల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తన చేతుల మీదుగా సోమవారం ప్రజలకు చేరువ చేశారు. గ్రామ స్వరాజ్యం సాకారం చేసే దిశగా ప్రభుత్వం పూర్తి చేసిన స్థానిక పాలనా భవనాలను ఆయన ప్రారంభించారు. నిట్టూరులో రూ. 21.80 లక్షలతో పూర్తి చేసిన రైతు భరోసా కేంద్ర నూతన భవనాన్ని ఆయన స్థానిక నాయకులతో కలసి ప్రారంభించారు. లక్ష్మంపల్లిలో స్థల దాత కడితం భాస్కరరెడ్డి విరాళంగా ఇచ్చిన 20 సెంట్లలో రూ.63 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, హెల్త్ క్లినిక్‌లను ఎమ్మెల్యే ప్రారంభించారు.

చందనలో రూ.84.80లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, హెల్త్‌క్లినిక్, రైతు భరోసా కేంద్రాలను ఆయన గ్రామస్థుల హర్షాతిరేకాల మధ్యన ప్రారంభించారు. అనంతరం డోన్- రాయలచెరువు మధ్యన రూ .9.25 కోట్లతో చేపడుతున్న రోడ్డు నిర్మాణానికి చందన లో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమంతో పాటు అభివృద్ధిని కూడా గ్రామ స్థాయిలో తమ ప్రభుత్వం అమలు చేస్తోందనడానికి ఈ అభివృద్ధి కార్యక్రమాలే నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో సావిత్రి, ఏఈలు లక్ష్మినరసయ్య ఆదినారాయణరెడ్డి, నాయకులు బాలా రమేష్ బాబు, బొంబాయి రమేష్ నాయుడు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, నిట్టూరు రామాంజినేయులురెడ్డి, ఎంఎ టీసీ సభ్యులు రాగుల పార్వతి, దార్ల లక్ష్మిదేవి, సర్పంచులు సంజీవ రాయుడు, పద్మనాభరెడ్డి, నాయకులు కొట్టే వెంకట్రామిరెడ్డి, రాగుల వెంకట్రామిరెడ్డి, శివకేశవరెడ్డి, కిరణ్, బలరాముడు, కేఎల్ ఎన్ గౌడ్, రామ్మోహన్, పేరం చలపతిరెడ్డి, పెద్దపేట లక్ష్మిదేవి, జయకృష్ణ, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

హిందూపురాన్ని అభివృద్ధి చేస్తా

- మార్చి 3న మెగాజాబ్‌మేళా - శ్రీపరిపూర్ణానందస్వామి

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

తనను ఎంపిగా గెలిపిస్తే హిందూపురం ప్రాంతాన్ని మరో బెంగుళూరులా అభివృద్ధి చేస్తానని కాకినాడ శ్రీపీఠం వ్యవస్థాపకులు శ్రీపరిపూర్ణానందస్వామి అన్నారు. సోమవారం హిందూపురం పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూపురం గొప్ప ఊరు ఇక్కడ వెనుకబాటుతనం ముందంజలో వుందని తాను భారతీయ జనతా పార్టీ తరుపున హిందూపురం ఎంపిగా పోటీ చేస్తున్నానని తనను గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. తనకు కోట్ల మంది భక్తులు వున్నానని అయినా ఒక్క రూపాయి లేదు జీరోతో వస్తున్నాను జీరోతోనే వెళుతాను మిమ్మల్ని హీరోలను చేస్తానని హిందూపురం ప్రాంత ప్రజలకు అట్టడుగు వర్గాలకు ఉపయోగపడాలన్నదే నా తలంపు అన్నారు. నాకు ఎంపి పదవి కన్నా నా దీక్ష దుస్తులే ముఖ్యమని అయితే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నదే నా ఆకాంక్షని అందుకోసమే రాజకీయాల్లోకి వస్తున్నానన్నారు. నరేంద్రమోడి గొప్ప నాయకుడని నన్ను గెలిపిస్తే నరేంద్రమోడితో మాట్లాడి ఈ ప్రాంతాన్ని దేశంలోనే నెంబర్-1గా చేసి చూపిస్తానన్నారు. భారతీయ జనతా పార్టీ అధిష్టానం ఎంపిగా పోటీ చేసేందుకు ఇప్పటికే తనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ ప్రాంత నిరుద్యోగుల కోసం మార్చి 3వతేదీన ఎస్‌డిజిఎస్ కళాశాలలో మెగా జాబ్‌మేళా నిర్వహి స్తున్నామని దాదాపు 60 కంపెనీలతో మాట్లాడి 5 వేల మందికి ఉద్యోగాలు కల్పించడం లక్ష్యంగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నామన్నారు. నిరుద్యోగ యువతీయువకులు ఈ జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం మెగా జాబ్‌మేళా కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీపరిపూర్ణానందస్వామి

నియోజకవర్గంలో కలసికట్లుగా పనిచేసి టీడీపీ జెండా ఎగరవేద్దాం

- టీడీపీ అభ్యర్థి సునిల్ కుమార్

అమరాపురం,పిబ్రవరి 26,ప్రభాతవార్త: మడకశిర నిచోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ ఏకతాటిపై నిలచి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జండాను ఎగరవేద్దామని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు.మండల కేంద్రంలో టిడిపి పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా మాజీ ఎమ్మెల్యే ఈరన్న,పార్లమెంట్ తెలుగు రైతు కార్యదర్శి ఉగ్ర నరసింహ,జిల్లా వక్కలిగ సాధికారిక అధ్యక్షుడు బిఎల్ఆర్ వీరకేతరాయప్ప,రాష్ట్ర వక్కలిక సాధికారిక అధ్యక్షుడు పాండురంగప్ప,మాజీ ఎంపిపిలు అశ్వర్తప్ప,ఆదినారాయణ,వీర జనపల్లి జయరామిరెడ్డి,సుధాకర్,తిమ్మేగౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గంలో ఎలాంటి విబేధాలు లేకుండా పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు టిడిపి జెండా ఎగరవెద్దామని కార్యకర్తలకు సూచించారు.రాష్ట్రం ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ పరంగా విస్తృత ప్రచారం చేయాలని ఆయన కోరారు.ప్రస్తుతం మడకశిర నియోజకవర్గంలో టిడిపి పార్టీ యందు అన్నతమ్ముల మధ్య వచ్చే విభేదాలు ఉన్నట్లుని ప్రతి కార్యకర్త,నాయకుడు ఇంటింటికి వెళ్లి వారిని సంప్రదించి తనకు మద్దతు తెలిపే విధంగా కోరుతానని ఆయన కోరారు. మాజీ ఎమ్మెల్యే ఈరన్న మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రి,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు,లోకేష్, అచ్చం నాయుడులు తన కుమారుడు సునీల్ కుమార్‌కు టికెట్ కేటాయించారని ఇది తాను మూడు పర్య యాలు ఎమ్మెల్యేగా పోటీ చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉన్నాని ముందు కూడా మడకశిర నియో జకవర్గంలోని తెలుగుదేశం పార్టీ ము ఖ్య నాయకులను ,కార్యకర్తల ను కలుపుకోని పార్టీ ఆదేశాలకు అనుగునంగా మడక శిర నందు తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేయడానికి కృషి చేద్దా మని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం నందు సీనియర్ నియకుడు జయరా మప్ప,తమ్మడేపల్లి హను మంతరాయప్ప, ఆలదపల్లి నరసింహ మూర్తి,మాజీ ఎంపిటిసిలు లింగరాజు ,మంజు, విరుపసముద్రం ప్రకాష్ తదితరులు మరియు నియోజక వర్గంలోని ఐదు మండలాల నుంచి నాయ కులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తెలుగుదేధం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి

పల్లెల పరిశుభ్రతకు టిడిపి పెద్దపీట

ఐదేళ్లుగా జగన్‌ది ఉత్తమాట....మాజీ మంత్రి కాలవ

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:

పట్టణ స్థాయికి ఏమాత్రం తగ్గకుండా గ్రామాలను తెలుగుదేశం హయాంలో అభివృద్ధి చేశామని మాజీ మంత్రి, రాయదుర్గం టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50వారాల సెల్ఫీ ఛాలెంజ్‌లో భాగ ంగా డి.హీరేహాళ్ మండల కేంద్రంలో టిడిపి హయాంలో నిర్మించిన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థపై సోమవారం ఆయన 46వ సెల్ఫీ విడియోను విడుదల చేశారు. మండల కేంద్రంలో బిసి, ఎస్సీ కాలనీల్లో సుమారు 26కిలోమీటర్ల మేర ఈ భూగర్భ డ్రైనేజీ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. అందులో 16కిలో మీటర్లు రూ.2కోటన్ల వ్యయంతో పూర్తి చేశామని తెలిపారు. గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ మురుగు నీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించేందుకు డ్రైనేజీ వ్యవస్థను నిర్మించామన్నారు. నాలుగున్నరేళ్లు గడుస్తున్నా మిగిలిన 10కిలోమీటర్ల డ్రైనేజీని వైసీపీ ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయలేదని కాలవ ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి గ్రామాల్లో కనీస సౌకర్యాలు, ప్రజా అవసరాలను తీర్చటంలో పూర్తి గా విఫలం చెందాడన్నారు. పల్లెల అభివృద్ధి పట్ల జగన్ సర్కార్ తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందన్నారు. ఇలాంటి భూగర్భ డ్రైనేజీని నిర్మించడం వల్ల గ్రామీణ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండటంతో పాటు దోమలు వ్యాప్తి చెందవన్నారు. అంటూ వ్యాధులు ప్రబలకుండా ఉండటానికి కూడా అస్కారం ఉంటుందన్నారు. అప్పటి పంచాయితీ రాజ్ శాఖ మం త్రిగా ఉన్న నారా లోకేష్ కేంద్ర ప్రభుత్వ నిధుల సహకారంతో గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టా రన్నారు. దాదాపు 18వి భాగాల్లో నిధులను అనుసంధానం చేస్తూ వేల కిలోమీటరున్ల సిసిరోడ్లు నిర్మించామని స్పష్టం చేశారు. తెలుగు దేశం పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని కాలవ శ్రీనివాసులు తెలిపారు. ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటేసి రాయదుర్గంలో తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజానీకానికి కాలవ విజ్ఞప్తి చేశారు.

46వ సెల్ఫీని దిగుతున్న మాజీ మంత్రి కాలవ

గడువులోపు పెండింగ్ ఉంచకుండా అర్జీలు పరిష్కరించాలి - జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ స్వీకరించారు. ప్రజల నుండి అర్జీలు స్వీకరించే కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషన్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్ నిదియాదేవి, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటి కలెక్టర్ ఆనంద్, సమగ్ర శిక్ష ఏపిసి వరప్రసాద్, ఆర్డీఒ జి.వెంకటేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి 287 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలు గడువులోపు ఎలాంటి పెండింగ్ వుంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జీలకు నాణ్యతగా పరిష్కారం చూపించాలని సకాలంలో అర్జీలను పరిష్కరించడం అత్యంత ముఖ్యమన్నారు. ప్రతి నిత్యం మానిటర్ చేస్తూ అర్జీలకు పరిష్కారం చూపించడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎలాంటి రీ ఓపెన్ కాకుండా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి ఉమా మహేశ్వ రమ్మ, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజరావు, ఎపిఎస్ పిడిసిఎల్ ఎస్ఇ సురేంద్ర, మెప్మా పిడి విజయలక్ష్మి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఇహసాన్ బాష, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్‌రావు, వికలాంగుల సంక్షేమ సంఘం ఏడి రసూల్, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, మార్కెటింగ్ ఎడి చౌదరి, బిసి కార్పోరేషన్ ఇడి సుబ్రమణ్యం, డిఎల్‌డిఒ ఓబులమ్మ, ఎల్‌డిఎం సత్యరాజ్, డిపిఒ ప్రభాకర్‌రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

ధర్మవరంలో పోటీ చేసేది నేనే.. టిడిపి జెండా ఎగరవేసేది కూడా నేనే

- ఆరోజు శ్రీరామచంద్రుడు అశ్వమేధ యజ్ఞానికి వాల్మీకి అండగా ఉన్నారు - ఈ రోజు పరిటాల శ్రీరామ్ యజ్ఞానికి వాల్మీకులు అండగా ఉన్నారు - రాయలసీమ వాల్మీకులను ఎస్టీ జాబితాలోచేరుస్తాం - ఎన్నికలు ఎంతో దూరం లేవు.. ధైర్యంగా అడుగులు ముందుకు వేయండి - వాల్మీకుల ఆత్మీయ సమావేశంలో పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు

అనంతపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త బ్యూరో

గత కొన్ని రోజులుగా ధర్మవరం నియోజకవర్గంలో కొందరు అపోహలు సృష్టిస్తున్నారని, ఇక్కడ పోటీ చేసేది నేనే. టిడిపి జెండా ఎగరవేఉసేది కూడా నేనేనని నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ముదిగుబ్బ మండల కేంద్రంలో వాల్మీకుల ఆత్మీయ సమావేశం అట్టహాసంగా సాగింది. ముందుగా వాల్మీకులు భారీ ప్రదర్శన నిర్వహించారు. పరిటాల శ్రీరామ్‌కు ముదిగుబ్బలో ఘన స్వాగతం లభించింది. నాయకులతో కలిసి ఆయన వాల్మీకి విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ.. వాల్మీకులకు ఒక చరిత్ర ఉందని, సమాజానికి నాగరికత నేర్పింది వాల్మీకులే నని గుర్తు చేశారు. అసలు వాల్మీకి మహర్షికి ఆ పేరు ఎలా వచ్చిందన్నది శ్రీరామ్ వివరించారు. కుటుంబ బాంధవ్యాల గురించి గొప్పగా చెప్పిన వ్యక్తి వాల్మీకి మహర్షి అని అన్నారు. పరిటాల కుటుంబానికి బోయ కులస్తులకు చాలా అవినాభావ సంబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. ఆ రోజు పరిటాల శ్రీరాములుని హత్య చేసిన సమయంలో బోయ రామాంజినేయులు కూడా ప్రాణ త్యాగం చేసిన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. నా కుటుంబం వేరు, వాల్మీకి కులస్తులు వేరు కాదని శ్రీరామ్ స్పష్టం చేశారు. ధర్మవర ంలో టిడిపి నాయకులకు, కార్యకర్తలకు వారి బలం తెలయడం లేదని ఒకసారి మీ గుండె నిండా ధైర్యంతో ముందుకు వెళ్లాలని మీ వెనుక తెలుగుదేశం పార్టీ, పరిటాల శ్రీరా మ ఉన్నాడన్నది మరి చిపోవద్దన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇటు ధర్మవరం, అటు రాప్తాడు లో టిడిపి జెండా ఎగురవేస్తామని శ్రీరామ్ స్పష్టం చేశారు.

మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

26 నుండి మార్చి 1వతేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 26 నుండి మార్చి 1వతేదీ వరకు నిర్వహించనున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్లను సోమ వారం నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్ నిదియాదేవి, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, ఎల్‌డిఎం సత్యరాజ్, డిప్యూటి కలెక్టర్ ఆనంద్, సమగ్ర శిక్ష ఏపిసి వరప్రసాద్, ఆర్డీఒ జి.వెంకటేష్, తదితంరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ మేఘ స్వరూప్ మాట్లాడుతూ రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా పాఠశాల, డిగ్రీ చదివే విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహిస్తున్న చిత్రలేఖనం, వక్తృత్వపు, క్విజ్ పోటీలను ఉపయోగించుకోవాలన్నారు. ఇందులో భాగంగా 27వతేదీ మంగళవారం ఒక మున్సిపల్ పాఠశాలలో 8, 10 తరగతుల విద్యార్థులకు చిత్రలేఖనం, వక్తృత్వపు పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి కింద 2 వేలు, రెండవ బహుమతి 1200, మూడవ బహుమతి 800 రూపాయలు అందచేయడం జరుగుత ందన్నారు. పోటీల్లో పాల్గొన్న వారికి ప్రోత్సాహక బహమతుల కింద 500 రూపాయలు అందచేయడం జరుగుతుందన్నారు. 28న బుధవారం మున్సిపాల్ పాఠశాలలో 8, 10 తరగతుల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిస్తామని, ఇందులో ఇద్దరు విద్యార్థులు ఒక జట్టుగా ఏర్పడి పాల్గొంటారని ఇందులో గెలుపొందిన విద్యార్థులకు ప్రథ మ బహు మతి 4 వేలు, రెండవ బహు మతి 3 వేలు, మూడవ బహు మతి 2 వేలు అందచేయడం జరుగుతుందన్నారు. పోటీల్లో పాల్గొన్న జట్లకు 500 రూపా యల చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందచేయడం జరుగుతుందన్నారు. 29న పదవినోదం, ఆర్థిక అక్షరాస్యత అవగాహనపై డిగ్రీ విద్యార్థులకు (ఇద్దరు విద్యార్థులు ఒక జట్టుగా) నిర్వ హించడం జరుగుతుందన్నారు. ఇందులో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 4 వేలు, ద్వితీయ బహుమతి 3 వేలు, తృతీయ బహుమతి 2 వేలు అందచేయడం జరుగుతుందన్నారు. పోటీల్లో పాల్గొన్న జట్లకు 500 రూపాయల చొప్పున ప్రోత్సాహక బహుమతి అందచేయడం జరుగుతు ందన్నారు. మార్చి1న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల ముగింపు కార్యక్రమం సందర్భంగా బహుమతుల ప్రదానం చేయనున్నట్లు ఎల్‌డిఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎల్‌డిఎం కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

సురక్ష సేవా సమాజ్ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

అనంత రెడ్ డ్రాప్స్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి ఎడ్యుకేషనల్ సర్వీసెస్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ వాల్మీకి వారి తల్లి వసుంధర వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం పద్మావతి ఎడ్యుకేషనల్ సర్వీస్ సెంటర్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ వాల్మీకి, కుటుంబ సభ్యుల సహకారంతో సోమవారం అనంతపురం నగరంలోని మారుతినగర్‌లో ఉన్న సురక్ష సేవా సమాజ్ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడమైంది. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ అనంత రెడ్ డ్రాప్స్ సభ్యులు సర్దార్ వలి, రాజశేఖర్, ఆనంద్, దాదు అనంతపురం అర్బన్ వార్త రిపోర్టర్ రాజ్‌కుమార్, అక్రమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ.. చంద్రబాబు ఎన్నో సంవత్సరాలుగా పేద విద్యార్థులకు ఉచిత విద్య, అనాథ లకు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన చంద్రశేఖర్‌కి సంస్థ తరుపున అభినందనలు, కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు.

సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీఅశ్వత్థనారాయణస్వామిని దర్శించుకుని ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్ (పెద్దపప్పూరు), ఫి బ్రవరి 26 ప్రభాతవార్త

పెద్దపప్పూరు మండలం చిన్నపప్పూరు గ్రామ సమీపంలోని పెన్నానది తీరాన అశ్వత్థం క్షేత్రంలో వెలసిన శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వరస్వామిని సోమవారం ఎమ్మెల్యే కేతిరె డ్డి పెద్దారెడ్డి దర్శించుకు న్నా రు. ముందుగా ఆలయ కమిటీచైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. మాఘమాస ం బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీఅశ్వత్థ నారాయణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వరసా ్వమిని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు ఎమ్మెల్యేకు స్వామివారి తీర్థప్రసాదాలు అందచేసి ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట పలువురు మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు వున్నారు.

ఎమ్మెల్యే కేతిరెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న అర్చకులు

ప్రజా సంక్షేమమే వైసీపీ విధానం

- ఓటు అడిగే హక్కు వైసీపీకే ఉంది

- అర్బన్ ఎమ్మెల్యే అన